# నలుదిక్కులు

నాలుగు దిక్కుల వార్తలు--ఒకే వేదిక నిజం మా దారి... ప్రజలు మా లక్ష్యం

ఉత్తరం ఉత్తర దిక్కు వార్తలు | దక్షిణం దక్షిణ దిక్కు వార్తలు | తూర్పు తూర్పు దిక్కు వార్తలు | పడమర పడమర దిక్కు వార్తలు

నలుదిక్కులు
నాలుగు దిక్కుల వార్తలు--ఒకే వేదిక నిజం మా దారి... ప్రజలు మా లక్ష్యం
రెండు తెలుగు రాష్ట్రాలలో రిపోర్టర్స్ కావలెను.
24గం:లో ఐడి కార్డ్
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత..
కొత్త వారికి అవకాశం
జిల్లా బ్యూరో చీఫ్
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్లు
Contact. 9110320638.9848155078.

ఎడిటర్ : వీరయ్య. బొబ్బిళ్ళపాటి మంగళవారం 14/7/2026 సంపుటి : 4 సంచిక :271

## సీఎంసీ భవన నిర్మాణానికి హైకోర్టు బ్రేక్..

**హైదరాబాద్,జులై 13 (నలుదిక్కులు ):**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో కీలక ఎదురుదెబ్బ తగిలింది. మియాపూర్‌లో రూ.161 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయ భవన నిర్మాణ పనులపై హైకోర్టు తాత్కాలికంగా స్టేటస్ కో విధించింది.సీఎంసీ కార్యాలయం కోసం




కేటాయించిన భూమిపై యాజమాన్య హక్కుల వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, సంబంధిత స్థలంలో ఎలాంటి నిర్మాణ కార్యకలాపాలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని స్పష్టం చేసింది.ఇటీవల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే భూమికి సంబంధించిన వివాదం కోర్టు ముందుకు రావడంతో ప్రాజెక్టు పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. కోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికారులు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన కూడా ప్రారంభించినట్లు సమాచారం.ఈ పరిణామం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారగా, భూ వివాదాలు పూర్తిగా పరిష్కారం కాకముందే శంకుస్థాపనలు చేపట్టడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. మరోవైపు, హైకోర్టు తుది నిర్ణయం వెలువడే వరకు ఈ ప్రాజెక్టు భవితవ్యం అనిశ్చితిలోనే ఉండనుంది

### ఆసియా వేదికపై తెలంగాణ అమ్మాయి సత్తా.. ప్రవల్లికకు స్వర్ణం

## సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్,జులై 13 (నలుదిక్కులు )::** చైనాలోని ఒర్డోస్‌లో జరుగుతున్న తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్--2026లో మహిళల 4ఇ400 మీటర్ల రిలేలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణకు చెందిన అథ్లెట్ ప్రవల్లిక నరిమళ్లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ప్రతిభను చాటిన ప్రవల్లిక విజయాన్ని రాష్ట్రానికి గర్వకారణంగా అభివర్ణించారు .నల్గొండ జిల్లా ఎస్సీ గురుకుల డిగ్రీ కళాశాలలో చదువుతూ, డిండి గురుకుల స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన ప్రవల్లిక కృషి, పట్టుదలతో ఈ ఘనత సాధించారని సీఎం పేర్కొన్నారు. తాపీ మేస్త్రీ



కుమార్తెగా సాధారణ కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి చేరుకుని గెలుచుకోవడ

5లో

## ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లు..

### పునరుద్ధరణ పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం

రాజమహేంద్రవరం,జులై 13 (నలుదిక్కులు ): ఆంధ్రప్రదేశ్‌లో కీలక జలవనరులైన ధవళేశ్వరం బ్యారేజీ పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. మూడు జిల్లాల పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం చేరుకున్న ఆయన, బ్యారేజీ గేట్ల మార్పు పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి సాగునీటి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సూచనల




మేరకు బ్యారేజీలో మిగిలిన 117 గేట్లను కొత్తవాటితో మార్చే పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. వచ్చే ఏడాది జూన్ నాటికి గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేసి, గోదావరి పుష్కరాల నాటికి బ్యారేజీని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ, 2 తమ ప్రభుత్వ వ్యయంతో ధ

5లో

# కాళేశ్వరం చుట్టూ రాజకీయ వేడి..

### రైతుల దృష్టి మాత్రం నీటిపైనే!
### మానేరు నీటిమట్టంపై ఆందోళన..
### వర్షాభావం కొనసాగితే తాగు, సాగునీటిపై ప్రభావం..
### ప్రభుత్వం--బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్,జులై 13 (నలుదిక్కులు ):**తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు మరోసారి రాజకీయాల కేంద్రబిందువుగా మారింది. ఒకవైపు ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు గుప్పిస్తుండగా, మరోవైపు బీఆర్ఎస్ నాయకత్వం కాళేశ్వరం రాష్ట్ర రైతాంగానికి జీవనాడిగా నిలిచిందని పేర్కొంటూ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తోంది.ఇదే సమయంలో రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు, ముఖ్యంగా మానేరు డ్యామ్‌లో నీటిమట్టంపై ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోతే ఖరీఫ్ సాగుతో పాటు తాగునీటి అవసరాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు, వ్యవసాయ వర్గాలు ఆందోళన వ్యక్తం




చేస్తున్నాయి.గోదావరి వరద జలాలను సమర్థంగా వినియోగించి కన్నెపల్లి పంప్ హౌస్‌తో సహా కాళేశ్వరం వ్యవస్థను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుండగా, ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ప్రభు లేవనెత్తుతోంది. ఈ నేపథ విమర్శలు,

5లో

### షాబాద్ ఆరుగురు హత్యల కేసుకు ముగింపు..

### నిందితుడు రాజ్‌కుమార్ మృతి

**హైదరాబాద్,జులై 13 (నలుదిక్కులు ):** తెలంగాణ వ్యాప్తంగా సంచలనం వెల్లడయ్యే అవకాశం ఉంది.గతంలో తనపై నమోదైన పోక్సో కేసుపై కక్ష



సృష్టించిన షాబాద్ ఆరుగురు హత్యల కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ (35) సోమవారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సమీపంలోని పొలాల్లో మృతదేహంగా కనిపించాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం పక్కనే విషపు సీసా లభ్యమవడంతో అతను ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మరణానికి గల ఖచ్చితమైన కారణం

పెంచుకున్న రాజ్‌కుమార్ ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. అనంతరం షాబాద్‌లో మైనర్ బాలిక కుటుంబ సభ్యులపై దాడి చేసి బాలికతో పాటు ఆమె తల్లి, అమ్మమ్మను హత్య చేశాడు. ఆ తర్వాత తన స్వగ్రామానికి వెళ్లి భార్య, ఇద్దరు చిన్నారులను కూడా హతమార్చడంతో మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.హత్యల అనంతరం తన తండ్రికి ఫోన్ కుటుంబాలను అంత పరారైన రాజ్‌కుమార్ సిటీ పోలీస్ కమిష

4లో

## తెలంగాణ రక్షణ సేనకు గుర్తింపు ఇవ్వాలి..

### కేంద్ర ఎన్నికల సంఘానికి కవిత లేఖ

**హైదరాబాద్,జులై 13 (నలుదిక్కులు )::** తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే ఆమోదించి అధికారిక గుర్తింపు కల్పించాలని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ పంపించారు.పార్టీ రిజిస్ట్రేషన్‌ను వ్యతిరేకిస్తూ అందిన అభ్యంతరాల కాపీలను తమకు అందజేయాలని లేఖలో కోరారు. అభ్యంతరాల వివరాలు తెలియజేయకుండా వాటిపై సమాధానం ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు. సహజ న్యాయ



సూత్రాల ప్రకారం తమకు పూర్తి వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.దేశవ్యాప్తంగా ఒకే లేదా సారూప్య పేర్లతో అనేక రాజకీయ పార్టీలు నమోదై ఉన్నప్పటికీ, తమ పార్టీ విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం--1951లోని సెక్షన్ 29ఏ ప్రకారం తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును పరిశీలించి నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.ఎన్నికల సంఘం తొలుత సూచించిన పేరుతోనే రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు పేరు మార్చాలని చెప్పడం అన్యాయమని కవిత అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఇలాంటి సారూప్య పేర్లతో ఇప్పటికే పలు పార్టీలకు గుర్తింపు ఇచ్చిన నేపథ్యంలో తమ పార్టీకి కూడా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

## పాము కాటుకు ఇక

### 108లోనే ప్రాథమిక చికిత్స

5లో

## ఇరాన్ 'హిట్‌లిస్ట్' కలకలం..

### నెతన్యాహు సహా ప్రపంచ నేతలపై టార్గెట్?

**అంతర్జాతీయం,జులై 13 (నలుదిక్కులు ):**అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్‌కు చెందిన ఓ మీడియా సంస్థ విడుదల చేసిన ప్రత్యేక ఇన్‌ఫోగ్రాఫిక్ హిట్‌లిస్ట్' ప్రచురణ కలకలం రేపుతోంది.ఇరాన్‌కు చెందిన అధికారిక దినపత్రిక 'హంషహ్రీ' ఆన్‌లైన్‌లో విడుదల చేసిన ఈ ఇన్‌ఫోగ్రాఫిక్‌లో 13 మంది అంతర్జాతీయ నేతల



అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సహా పలువురు ప్రపంచ నేతల ఫొటోలతో కూడిన 'రివేంజ్ చిత్రాలను జైలు దుస్తుల ఆకృతిలో చూపిస్తూ, నుదిటిపై టార్గెట్ గుర్తులను ఉంచినట్లు సమాచార సుప్రీం లీడర్ అయత మరణానికి

5లో

## కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలి..

### రైతులను కాపాడాలి: కేటీఆర్

**కరీంనగర్,జులై 13 (నలుదిక్కులు ):** రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలంటే కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను వెంటనే ప్రారంభించి నీటిని ఎత్తిపోసాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.రైతుల ప్రయోజనా పంపులు ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజనీర్ శ్యా

5లో

## తిరుమలపై రాజకీయ వ్యాఖ్యలు వద్దు..

- ◆డీకే శివకుమార్‌కు టీటీడీ సభ్యుడి కౌంటర్
- ◆తొలి హారతి సంప్రదాయం మహారాజుకు ఇచ్చిన గౌరవం..
- ◆భక్తుల మనోభావాలను గౌరవించాలని భానుప్రకాష్ డిమాండ్

5లో



నలుదిక్కులు
నాలుగు దిక్కుల వార్తలు--ఒకే వేదిక నిజం మా దారి... ప్రజలు మా లక్ష్యం
జనరల్ న్యూస్
మంగళవారం 14/7/2026

# ఎస్సీ భూములు సర్వే చేసి హద్దులు చూపాలి

## పీలేరు పీజీఆర్ఎస్‌లో ఆర్డీఓకు బాధిత కుటుంబ సభ్యుల వినతి

**పీలేరు, జూలై 13 (నలుదిక్కులు )** తమకు చెందిన ఎస్సీ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించి, ఆక్రమణలను తొలగించి న్యాయం చేయాలని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులు పీలేరు ఆర్డీఓ నా ా య ు ణ ం డ ి ని కోరారు.సోమవారం పీలేరు ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వారు వినతిపత్రం సమర్పించారు. తమ కుటుంబానికి చెందిన సర్వే నంబర్లు 562/2, 562/3లో ఉన్న 70 సెంట్ల ఎస్సీ భూమిని కొందరు వ్యక్తులు



అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై గత ఐదేళ్లుగా రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత భూమిని వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ధారించడంతో పాటు ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆర్డీఓను కోరారు

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లె, జూలై 13 (నలు దిక్కులు):** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులో నాణ్యతతో ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లె కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ఫిర్యాదుల పరిష్కారాన్ని అధికారులు అత్యంత



ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెన్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రతి ఫిర్యాదును సమర్థవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో మొత్తం 279 అర్జీలు స్వీకరించగా, వాటిని పరిశీలించి పరిష్కార చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు

# ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

## జూలై 31లోపు విద్యార్థుల నమోదు పూర్తి చేయాలని

## జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి సూచన




**రాయచోటి, జూలై 13 (నలుదిక్కులు):** అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసి, ఈ నెల 31వ తేదీలోపు విద్యార్థుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి సూచించారు.రాయచోటి డైట్‌లోని జిల్లా స్కౌట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో కబ్--బుల్‌బుల్, ఉన్నత పాఠశాలల్లో స్కౌట్--గైడ్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో రోవర్--రేంజర్ యూనిట్లను ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ప్రకారం శిక్షణ పొంది సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ, పాలిటెక్నిక్, మెడికల్ తదితర విద్యా ప్రవేశాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో అమల్లో ఉన్న నిబంధనల మేరకు రిజర్వేషన్ ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యాసంస్థలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# జూలై 20--31 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్..

## జి.ఓ.396పై దస్తావేజు లేఖరుల నిరసన

## రాయచోటి సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం

**రాయచోటి, జూలై 13,(నలుదిక్కులు)** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.396కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పెన్‌డౌన్ ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం రాయచోటి సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో దస్తావేజు లేఖరుల ప్రతినిధులు మాట్లాడుతూ, జి.ఓ. నెం.396 ద్వారా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు వల్ల రాష్ట్రంలోని వేలాది మంది దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు, స్టాంపు వెండర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం



కారణంగా వారిపై ఆధారపడిన లక్షలాది కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని జి.ఓ. నెం.396ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం జూలై 20 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్ నిర్వహిస్తామని తెలిపారు .ఆందోళన కాలంలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దస్తావేజులను స్వీకరించకుండా సహకరించాలని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులను కోరినట్లు తెలిపారు

# ఇటుకల ట్రాక్టర్ బోల్తా.

## ముగ్గురు కూలీలకు గాయాలు




**కలకడ, జూలై 13, (నలుదిక్కులు)** అన్నమయ్య జిల్లాలోని కలకడ--రాయచోటి ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు గాయపడ్డారు. ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్--ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ఘటన చోటుచేసుకుందిపోలీసుల వివరాల ప్రకారం.. కలకడ మండలం బాటావారిపల్లి జెడ్పీ హైస్కూల్ సమీపంలో ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్--ట్రాలీ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ప్రమాద సమయంలో ట్రాలీలో ప్రయాణిస్తున్న కూలీలు యశోద, రామానంద, హారతికి స్వల్ప గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంతో ట్రాక్టర్, ట్రాలీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న కలకడ పోలీసులు జేసీబీ సాయంతో

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.

## ముగ్గురికి తీవ్ర గాయాలు

**మదనపల్లె, జూలై 13,(నలుదిక్కులు)** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. రామేశ్వరం వైపు వెళ్తున్న కారు మదనపల్లె మండలంలోని పుంగనూరు రోడ్డులో వలసపల్లె నవోదయ పాఠశాల సమీపానికి చేరుకోగానే అదుపుతప్పి రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైందిఈ ప్రమాదంలో మదనపల్లె సిపాయివీధికి చెందిన ఆకాశ్, ఉజ్వల్, శారద తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికులు, అత్యవసర సేవల సిబ్బంది వెంటనే క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసి మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారికి వైద్యులు



చికిత్స అందిస్తున్నారు.పమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# బైకును తప్పించబోయి ఆటో బోల్తా.

## ఆరుగురికి గాయాలు



**పీలేరు, జూలై 13,(నలుదిక్కులు)** అన్నమయ్య జిల్లాలోని పీలేరు మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి డ్రైవర్‌తో పాటు మరో ఐదుగురు గాయపడ్డారు.పోలీసుల వివరాల ప్రకారం.. దేవపట్ల నుంచి పీలేరు వైపు ప్రయాణికులతో వస్తున్న ఆటో, బోడంపల్లి సమీపానికి చేరుకోగానే ఎదురుగా వచ్చిన బైకును తప్పించే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆటో ఒక్కసారిగా రోడ్డుపై బోల్తాపడింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ వెంకటేష్‌తో పాటు మరో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సీతారామాలయ

## నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి, జూలై 13,(నలుదిక్కులు)** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం నడిమిరాజుగారిపల్లిలో రూ.20 లక్షల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించనున్న శ్రీ సీతారాముల స్వామి ఆలయానికి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకలని అన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా, భక్తి విశ్వాసాలకు నిలయంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

# తిరుపతిలో డ్రగ్స్ కలకలం. టిటిడి ఉద్యోగి అరెస్ట్



**తిరుపతి, జులై 13 (నలుదిక్కులు):** తిరుపతి జిల్లాలో డ్రగ్స్ వ్యవహారం కలకలం రేపింది. రేణిగుంట పోలీసులు ఇటీవల ఛేదించిన మెత్ డ్రగ్స్ కేసులో టిటిడి ఉద్యోగితో పాటు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో గోవిందరాజస్వామి ఆలయం అర్చక భవన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాహుల్ యాదవ్ అరెస్టు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 10న నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి సుమారు 63 గ్రాముల మెత్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.3 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# తంబళ్లపల్లె టీడీపీలో వర్గపోరు.. తిరుపతి సమావేశంలో రచ్చ

## జయచంద్రారెడ్డి వర్గీయులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత..

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జోక్యంతో సద్దుమణిగిన వివాదం

**తిరుపతి, జూలై 13,(నలుదిక్కులు)** తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎంపికపై పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు



ఆదివారం తిరుపతిలో బహిర్గతమయ్యాయి. ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జయచంద్రారెడ్డి వర్గీయులను తొలుత సమావేశ మందిరంలోకి అనుమతించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమావేశ మందిరం వెలుపల జయచంద్రారెడ్డి అనుచరులు ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని నాయకులతో చర్చించారు. అనంతరం జయచంద్రారెడ్డి వర్గీయులను సమావేశంలోకి అనుమతించడంతో వివాదం సద్దుమణిగింది.ఇదిలా ఉండగా, తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా శంకర్ యాదవ్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే తనను అనవసరంగా వివాదాల్లోకి లాగారని, నియోజకవర్గంలో తనకు బలమైన కార్యకర్తల మద్దతు ఉందని మాజీ ఎమ్మెల్యే జయచంద్రారెడ్డి పేర్కొంటూ, ఇన్‌ఛార్జ్ బాధ్యతలను మరోసారి తనకే అప్పగించాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నట్లు సమాచారం.ఇన్‌ఛార్జ్ పదవిపై పోటీ, వర్గపోరు నేపథ్యంలో తంబళ్లపల్లె టీడీపీలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై నేతలు, సకార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది

# మదనపల్లెలో గుట్కా గుట్టురట్టు

## రూ.32 లక్షల విలువైన నిషేధిత గుట్కా, ఖైనీ స్వాధీనం

## ఇమ్రాన్ ట్రేడర్స్‌పై పోలీసుల దాడి.. యజమాని అరెస్ట్

మదనపల్లె, జూలై 13,(నలుదిక్కులు) అన్నమయ్య జిల్లాలో అక్రమ గుట్కా వ్యాపారంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మదనపల్లె పట్టణంలోని అప్పారావు వీధిలో ఉన్న ఇమ్రాన్ ట్రేడర్స్‌పై ఆకస్మికంగా దాడులు నిర్వహించిన పోలీసులు రూ.32 లక్షల విలువైన నిషేధిత గుట్కా, ఖైనీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని దుకాణ యజమాని



ఇమ్రాన్‌ను అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటాద్రి పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ కె. రాజారెడ్డి, ఎస్ఐలు చంద్రశేఖర్, రహీముల్లా నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం పక్కా సమాచారంతో ఈ దాడులు చేపట్టింది.తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న 26,760 గుట్కా, ఖైనీ ప్యాకెట్లు గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తుల విలువ సుమారు రూ.32 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడు ఇమ్రాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, యువతను, చిన్నారులను మత్తుకు బానిసలుగా మార్చే నిషేధిత గుట్కా, ఖైనీ ఉత్పత్తుల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా గుట్కా, ఖైనీ వంటి నిషేధిత ఉత్పత్తుల అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్--100, 112 లేదా టోల్‌ఫ్రీ నంబర్--1972కు సమాచారం అందించాలని

# 15వ తేదీలోపు బియ్యం పంపిణీ చేయని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు

## డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో షాజహాన్ బాషా ఆదేశాలు

**మదనపల్లె, జూలై 13, (నలుదిక్కులు)** ప్రతి నెల 15వ తేదీలోపు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హెచ్చరించారు.సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ మదనపల్లె ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఓ లబ్ధిదారు మాట్లాడుతూ, పట్టణంలోని కొందరు రేషన్ డీలర్లు ప్రతి నెలా 15వ తేదీ వరకు కూడా బియ్యం పంపిణీ చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (డీటీ)కి ఫోన్ చేసి, 15వ తేదీలోపు బియ్యం పంపిణీ చేయని రేషన్




డీలర్ల జాబితాను సిద్ధం చేసి తనకు పంపించాలని ఆదేశించార ు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి లబ్ధిదారులకు సకాలంలో బియ్యం అందించని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి డీలర్‌షిప్‌ను కూడా రద్దు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిర్ణీత గడువులో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆయన సూచించారు

# వ్యవసాయ మోటారు మరమ్మతుల్లో విషాదం.. విద్యుదాఘాతంతో రైతు మృతి

**కడప జిల్లా, జులై 13 (నలుదిక్కులు):** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మద్దిరెడ్డిపల్లెలో వ్యవసాయ మోటారు మరమ్మతుల సందర్భంగా జరిగిన ప్రమాదంలో ఓ రైతు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.గ్రామానికి చెందిన రైతు రమణయ్య వ్యవసాయ మోటారు పైపులను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో ఆయనతో ఉన్న నాగేశ్వర్ రెడ్డికి కూడా విద్యుదాఘాతం తగలడంతో గాయాలపాలయ్యారు.స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన నాగేశ్వర్ రెడ్డిని 108 అంబులెన్స్‌లో సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న బ్రహ్మంగారిమఠం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.ఈ విషాద ఘటనతో మద్దిరెడ్డిపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

### జిల్లా కలెక్టర్ అంకిత్



**చుంచుపల్లి జూలై 13 (నలుదిక్కులు):** సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం ఇల్లందు క్రాస్ రోడ్‌లోని సింగరేణి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి మొక్కను అందజేసి జిల్లా యంత్రాంగం తరఫున ఘన స్వాగతం పలికారు అనంతరం జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలపై స్వల్పంగా చర్చించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మణుగూరు ప్రధాన రహదారిపై భారీ గుంతలు వెంటనే పూడ్చాలి

### జిల్లా కలెక్టర్‌కు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ వినతి



**మణుగూరు జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణ ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను అత్యవసరంగా పూడ్చడంతో పాటు శాశ్వతంగా నాణ్యమైన బీటీ బి టి ఎస్ రహదారి నిర్మాణం చేపట్టాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ జిల్లా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణుగూరు ప్రధాన రహదారిలో సురక్ష బస్ స్టాండ్ సమీపంలోని గిరిజన స్టోర్ ఎదురుగా అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో అశోక్‌నగర్ పెట్రోల్ బంక్ ముందు రహ దారి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఈ రహదారి పట్టణంలో అత్యం త రద్దీగా ఉండే ప్రధాన మార్గమని, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, విద్యా ర్థులు ఉద్యోగులు, సింగరేణి కార్మికులు అత్యవసర సేవల వాహనాలు ఆర్టీసీ బస్సులు లారీలు ఇతర భారీ వాహనా లు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయని తెలిపారు గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోవ డం ఆటోలు కార్లు ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవడం తరచుగా జరుగు తోందన్నారు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోంద ని పేర్కొన్నారు ఇప్పటికే పలువురు గాయపడగా భవిష్యత్తులో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్నందున సంబం ధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆమె కోరారు భారీ గుంతలను అత్యవ సరంగా పూడ్చి వేయడంతో పాటు శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన బీటీ రహదారి నిర్మించాలని మరమ్మతులు పూర్తయ్యే వరకు హెచ్చరిక బోర్డులు బ్యారికేడ్లు రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించి నివేదిక సమర్పించే లా ఆదేశాలు జారీ చేయాలని ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను దుర్గ కోరారు

## హామీలు నెరవేర్చలేకనే మంత్రుల పర్యటన రద్దు

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి

**పినపాక జూలై 13(నలుదిక్కులు)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం పినపాక మండలం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు గడిచినా ముందుకు తీసుకెళ్లలేదన్నారు. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేయాలని



నిర్ణయించగా, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రైతులకు యాప్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ఎరువులు అందించాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, సహకార సంఘ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, కొండేరు రాము, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కాయం శేఖర్, రాయల బాబు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## వలస ఆదివాసుల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రిని కలిసిన ఆధార్ సంస్థ

### వ్యవస్థాపకుడు తోలెం రమేష్ సితార సంస్థ ఉపాధ్యక్షులు పొడియం నరేంద్ర కుమార్

**కరకగూడెం రూరల్ జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో వలస ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆధార్ సంస్థ 208 గ్రామాల్లో స్థిరపడి ఉన్న 50 వేల మంది వలస ఆదివాసులకు కుల ధ్రువీకరణ పత్రాలు పోడు భూమి పట్టాలు అందించాలని గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని



వ్యవస్థాపకుడు తోలెం రమేష్ సితార సంస్థ ఉపాధ్యక్షులు పోడియం నరేంద్ర కుమార్ గారు గౌరవ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి గారిని కలిశారు 2005 సంవత్సరం పూర్వం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చర్ల చింతూరు పరిసర ప్రాంతాల నుండి తెలంగాణ ప్రాంతంలోకి వలస వచ్చిన సుమారు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు ఆదివాసుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఆదివాసీ గ్రామాల పెద్దలు సోడి మాడారం బీమయ్య కుంజా రాము దేవయ్య, కొమరం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చిరుమల్ల యూత్ ఆధ్వర్యంలో


### డాక్టర్ చందా లింగయ్య దొరకి సన్మానం



**కరకగూడెం రూరల్ జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని చిరుమల్ల గ్రామం అమెరికాకు చెందినా ప్రతిష్టాత్మక యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ లీడర్షిప్ఎక్స్ లెన్స్ వారు గౌరవ డాక్టరేట్ ని మాజీ ఎంఎల్ఏ ఉమాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చందా లింగయ్య దొరకి ప్రదానం చేసిన సందర్భంగా తన స్వగృహం నందు చిర్రమల్ల యూత్ అద్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ షెడ్యూల్ భూభాగం హక్కులపై అలుపెరగని పోరాటాలా గాను గుర్తించి ఈ డాక్టరేట్ ప్రదానం చేసారన్నారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా 1700 మంది గిరిజనేతరులు సుప్రీం కోర్టులో కేసు వేశారని గుర్తు చేశారు ఇప్పటికైనా పార్టీలకు సంఘాలకు అతీతం గా ఐదవ షెడ్యూల్ పరిరక్షణకై ఉద్యమం లో ఆదివాసీ సమాజం ఉద్యమంలో భాగం కావాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ సీనియర్ నాయకులు చందా రాఘవులు చిరుమల్ల గ్రామ పెద్దలు చందా బిక్షపతి చందా గోవర్ధన్ గొంది లక్ష్మణ్ రావు పేరంటాలు పోలేబోయిన రాణి సరోజిని సావిత్రి యూత్ ఉమ మహేష్ అశోక్ కృష్ణం రాజు రామక్రిష్ణ సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జ్యోతి కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### జర్నలిస్ట్ విజయభాస్కర్. లైఫ్ చేంజ్ ఫౌండర్ పాల్. ప్రభాకర్.



**గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 13 (నలు దిక్కులు)** ఎమ్మెల్యే జ్యోతి మేడం జన్మదినాన్ని పురస్కరించుకుని జర్నలిస్ట్ విజయ భాస్కర్ మరియు లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాల్ ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జ్యోతి మేడం ప్రజలకు మరింత సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, మిత్రులు పాల్గొని ఎమ్మెల్యే జ్యోతి మేడంకు శుభాకాంక్షలు తెలియజేశారు

## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఐ ఎమ్మెల్సీ మాస్ లైన్ పార్టీ అఖిలభారత ఐక్య రైతు సంగం ఆధ్వర్యంలో వినతి పత్రం

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి డిమాండ్

**భద్రాచలం జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోడుములకు పట్టాలు ఇవ్వాలని ఫారెస్ట్ దాడులు సాగు రైతులపై ఆపాలని ఐటీడీఏ పిఒకి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రంగారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి గిరిజనులు వలస ఆదివాసీలు ఇతర గిరిజన ఇతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. కొంతమందికి పట్టాలు రాకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ఆసరా చేసుకొని ఫారెస్ట్ అధికారులు భూమిని లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఫారెస్ట్ అధికారుల దాడుల నుంచి గిరిజన పేద రైతులని కాపాడాలని వారు వారన్నారు ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి పోడు సాగుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారని గతంలో ఉన్న కేసుల్ని కొట్టివేయలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ములకలపల్లి మండలం చలమన్న నగర్ పాత గుండాలపాడు దమ్మపేట మండలం గుండుగులపల్లి దురదపాడు మొండివర్రె



అశ్వరావుపేట మండలంలో రాళ్లవాగు ఉడుములు బండ దుమ్ముగూడెం మండలం గౌరారం నారాయణరావుపేట పెద్దర్లగూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం తీసుకొని జీవిస్తున్న భూముల్లో అటవీ అధికారులు సాగుదారులను బలవంతంగా భూమి నుండి గెంటివేస్తూ ప్లాంటేషన్ వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే జిల్లాలో అనేక ప్రాంతాలలో సర్వేలు నిర్వహించి భూముల్లో కూడా ఒక్కరిద్దరూ పట్టాలు లేవనే నిబంతో భూములను లాక్కొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు గుర్తు చేశారు ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న వారిపై అక్రమాల కేసులు పెడుతున్నారని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు రాకముందు పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీలు ఎన్నో ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా కనీసం పోడు సాగుదారులకు ఫారెస్ట్ లో దాడుల నుండి కాపాడులేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఇవన్నీ ప్రభుత్వానికి తెలిసే జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోడు చేస్తున్నటువంటి రైతుల్ని ఆదుకోవాలని పట్టాల లేని వారికి పట్టాలు ఇచ్చి ఫారెస్ట్ దాడుల్ని నిలిపివేయాలని వారన్నారు లేని ఎడల జిల్లాలో ఉన్నటువంటి పోడు సాగుదారులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న కేచ్చేల కల్పన జాటోత్ కృష్ణ కంగాల కల్లన్న బానోత్ ధర్మ నాగేశ్వరరావు, వీరబాబు రామారావు లక్ష్మణరావు ఆజాద్ దాసరి సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు సామాజిక సేవకుడు కర్నే బాబురావు వినతి

**మణుగూరు జూలై 13 (నలుదిక్కులు):** కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల మాదిరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలలలో వంద శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని కోరుతూ సామాజిక సేవకుడు జర్నలిస్టుల హక్కుల పరిరక్షకుడు కర్నే బాబురావు సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటికీ ఆసౌకర్యం అందుబాటులోకి రాకపోవడం విచారకరమని పేర్కొన్నారుప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజలక,ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు పెరుగుతున్న విద్యా ఖర్చుల నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంట న్నాయని వారి పిల్లలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు జిల్లా విద్యా శాఖాధికారి డీఈఓ ద్వారా జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు వెంటనే ఉత్తర్వులు జారీ చేసి అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి 100 శాతం



ఫీజు రాయితీ అమలు చేయాలని ఆయన కోరారు అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య బీమా టీఎస్ఆర్టీసీ ఉచిత లేదా రాయితీ బస్సు ప్రయాణం రైల్వే ప్రయాణ రాయితీలు ఇందిరమ్మ ఇల్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో అమల వుతున్న జర్నలిస్టుల సంక్షేమ చర్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా అమలు చేయాలని ఈ విషయంపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని బాబురావు కోరారు

## కరకగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ

### అధ్యక్షత వహించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత

**కరకగూడెం రూరల్ జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం కాలనీలో గ్రామ పరిసరాల్లో మొక్కలను ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేశారుఅనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన



వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు వాతావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గొగ్గలి వేణు గొగ్గలి సతీష్ గొగ్గలి రవి మరియు గ్రామస్థులు పాల్గొని వనమహోత్సవాన్ని విజయవంతం చేశారు

## సర్పంచ్ బొర్రా లలిత ఆధ్వర్యంలో

### విద్యార్థులకు కడుపులో నులిపురుగుల నివారణ కార్యక్రమం

**చంద్రుగొండ జులై 13 (నలుదిక్కులు)**భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్ ఏ ఎన్ ఏం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ



కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అధికార పార్టీ అండతో పెట్రేగిపోతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

### తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ

**కరకగూడెం రూరల్ జూలై 13 (నలుదిక్కులు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అధికార పార్టీ అండదండలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు అక్రమ రవాణా కొనసాగించడాన్ని తుడుందెబ్బ నాయకులు తీవ్రగా వ్యతిరేకిస్తున్నారు షెడ్యూల్డ్ ఏరియాల్లో రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు పేసా చట్టం 1/70 భూ బదలాయింపు నియంత్రణ నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఏజెన్సీ ప్రాంతంలో పేసా గ్రామసభ అనుమతి లేకుండా సహజ వనరుల దోపిడీ జరుగుతుంటే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించిన ఆదివాసీ నాయకులను బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తుడుందెబ్బ తీవ్రంగా ఖండించింది ఇసుక రవాణా పేరుతో ఒక్కో ట్రిప్పుకు రూ.2,000 నుండి రూ.5,000 వరకు అక్రమంగా వసూలు



చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని దీనివల్ల సాధారణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ వ్యవహారంపై స్వతంత్రంగా పారదర్శకంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు ఎటువంటి పేసా గ్రామసభ అనుమతి లేకుండా ఇసుక ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శి అనుమతి లేదు కాను వేరే పంచాయతీ కార్యదర్శి ఎలా అనుమతులు ఇస్తారు అసలు ఇసుక తొలకాలకు పంచాయతీ కార్యదర్శిలకు అధికారం ఎవరిచ్చారు అలాగే అధిక లోడుతో రహదారులపై ప్రయాణించే ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు ఏజెన్సీ చట్టాలు కాపాడాల్సిన అధికారులు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లి ఆదివాసీ చట్టలకు తూట్లు పొడుస్తున్నారని ఈ సందర్భంగా పోలేబోయిన వెంకట నారాయణ విమర్శించారు ఇకనైనా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ గనుల శాఖ రెవెన్యూ పోలీసు శాఖలు వెంటనే జోక్యం చేసుకుని అక్రమ ఇసుక తవ్వకాలు రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ డిమాండ్ చేసింది ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం గిరిజన హక్కుల చట్టాలు 1/70 చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు

# జూలూరుపాడు మండలంలో కల్తీ మద్యం విక్రయాలు


**కాసుల కక్కుర్తి కోసం మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాటమా?**

**మద్యం సీసాలు చూడు ఒక్కలా ఉండును మూత తీసి చూడు మోసమైన కల్తీ మద్యం ఉండును!**



జూలూరుపాడు, జులై 13, (నలుదిక్కులు): మండలంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందా? మండల పరిధిలో పుట్టగొడుగుల్లా వెలిసినటువంటి బెల్ట్ షాపులలో కొన్ని బెల్ట్ షాపుల నిర్వాహకులు పక్క రాష్ట్రాల నుండి కల్తీ మద్యం తీసుకువచ్చి మండలంలో విక్రయిస్తున్నారు అంటూ కొందరు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు మండల పరిధిలో ఉన్న వైన్స్ షాపుల్లో 20 కోటర్ మద్యం సీసాలు తీసుకువస్తే కల్తీ మద్యం సీసాలు పక్క రాష్ట్రాల నుండి 30 నుండి 50 వరకు కోటర్ సీసాలు తీసుకువచ్చి మండల పరిధిలో ఉన్న కొన్ని గ్రామాల మద్యం ప్రియులకు బెల్ట్ షాపుల నిర్వాకులు విక్రయిస్తున్నారు అంటూ మండల వ్యాప్తంగా గుసగుసలాడుతున్నారు కల్తీ మద్యానికి చలామణికి మార్గాలు వేశాయ అంటూ మండలంలో చర్చలు జోరుగా సాగుచున్నవి మండలంలో కొన్ని గ్రామాలలో గజానికి ఒక్క బెల్ట్ షాప్ చట్ట విరుద్ధంగా వెలవటమే కాకుండా కల్తీ మద్యం విక్రయించటం ఏమిటి? అంటూ కొందరు మద్యం ప్రియులు





కళ్లెం వేయకుంటే మద్యం ప్రియుల ప్రాణాలు కు ప్రమాదం

**కల్తీ మద్యం చలామానికి అధిక దరే కారణమా?**

మండలంలో ఉన్న వైన్ షాపుల్లో ఒక కోటర్కు 20 రూపాయలు అదనంగా బెల్ట్ షాపుల వారి వద్ద నుండి వసూలు చేయడమే మండలంలో కల్తీ మద్యం వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు ఇలానే కల్తీ మద్యం విక్రయిస్తే మద్యం ప్రియుల ప్రాణాలు గాలిలో కలవక తప్పదు కనుక తక్షణమే సంబంధిత అధికారులు మండల పరిధిలో ఉన్న గ్రామాలలో బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి కల్తీ మద్యం తాగి ప్రాణాలు పోకుండా కాపాడాలని కొందరు మద్యం ప్రియులు వారి ఆందోళనను వ్యక్తపరుస్తున్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించుకుంటే పోరాటాలు ఉధృతం

- టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాళ్ళబండి కృష్ణమూర్తి, కటారి కృష్ణ , డివి
- కలెక్టరేట్ ముందు టి డబ్ల్యూ జేఎఫ్ నిరసన
- ఐక్య పోరాటాలు చేయాలి... జర్నలిస్టు సంఘాల సంఘీభావం
- జిల్లా కలెక్టర్ కు వినతి

పాల్వంచ, జులై 13, (నలుదిక్కులు) జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జె ఎఫ్ ) నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాళ్ళబండి కృష్ణమూర్తి, కటారి కృష్ణ. దాసరి వెంకటేశ్వరరావు (డి వి)



వారి సంక్షేమాన్ని మాత్రం విస్మరించారని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ప్రత్యేకంగా బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని



మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో చిత్తశుద్ధి ప్రదర్శించలేదని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా అధికారం లో కి వస్తే రేవంత్ రెడ్డి జర్నలిస్ట్ కు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. జర్నలిస్టుల సేవలను వినియోగించుకుంటున్న ప్రభుత్వాలు, డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా అక్రిడియేషన్ కార్డులు మంజూరు లో వెసులుబాటు కల్పించడం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉధృతమైన పోరాటం తప్పని హెచ్చరించారు.

**ఐక్య పోరాటాలు చేయాలి... జర్నలిస్టు సంఘాల సంఘీభావం**

రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడానికి సుముఖత చూపడం లేదని ఈ విషయంలో జర్నలిస్టు సంఘాలు ఐక్యమై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి జనుమాల రమేష్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆ సంఘం తరపున హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా 1/70 చట్టం అమల్లో ఉన్నదని కుంటి సాకులు చెబుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అధికార ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తున్నాయని విమర్శించారు. గిరిజన ప్రాంత చట్టాలకు తూట్లు పొడుస్తూ బడా బిల్డింగులు, హోటల్లో నిర్మిస్తున్న వారికి చట్టం వర్తించదా...? అని ప్రశ్నించారు. కేవలం జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వడానికి కుంటి సాకుగా ఈ చట్టాన్ని చూపిస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టులకు నిలిపివేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని, పాత్రికేయుడుగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**గత ప్రభుత్వం సంక్షేమనేది ఏర్పాటు చేసింది టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి**

బీ ఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, కరోనా సమయంలో కరోనా బాధిత కుటుంబాలను ఆదుకున్నదని టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరసన కార్యక్రమానికి ఆయన పూర్తి సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో జర్నలిస్టులకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం పలు జర్నలిస్టు సంఘాలు నాయకులు కురుమల్ల శంకర్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు వనమా శ్రీనివాసరావు, అల్లాడ రమేష్, జి. మధు, జి వేణు కుమ్మరి రమేష్ వెంకటాచారి జయంత్, పివి ఎంఎస్ మూర్తి ,టి డబ్ల్యూ జె ఎస్ నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు, వెంకన్న , వేణుగోపాల్, జలాల్, నందిపాటి రమేష్ తదిత రులు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించే దాక పోరాటం..

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఈసూఫ్.

పాల్వంచ జూలై 13 (నలుదిక్కులు) అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ నేతృతంలో భద్రాచలం నుండి మొదలైన పాదయాత్ర రెండో రోజు పాల్వంచ మండలం పెద్దమ్మ తల్లి దేవస్థానం నుండి ప్రారంభమైనది. కేశవపురం బస్టాండ్ సెంటర్ నుండి సాగిన పాదయాత్రకు అంబేద్కర్ సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయి బాబా, ఉప్పు శెట్టి రాహుల్, 44వ డివిజన్ కార్పొరేటర్



విషంశెట్టి విశ్వేశ్వరరావు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తిరిగి పాదయాత్రను నవభారత్ సెంటర్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు నరసింహారావు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సాయి ఈశ్వరి, కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సీతామహాలక్ష్మి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి అరుణ, గోనె మని మువ్వా లక్ష్మి కుమారి, కంచర్ల జములయ్య, మల్లికార్జున్ కైసర్, షాహిన్ పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సాయి ఎక్సలెంట్ ఆధ్వర్యంలో నవోదయ కోచింగ్

## పాఠశాల కరెస్పాండెంట్ కృష్ణ ప్రసాద్

జూలూరుపాడు, జులై 13, (నలుదిక్కులు): మండల కేంద్రంలో ఉన్న సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సాయి ఎక్సలెంట్ పాఠశాల కరెస్పాండెంట్ ఎ. కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ మాట్లాడుతూ 2026-2027 విద్య సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి ఎక్సలెంట్ స్కూల్లో నవోదయ శిక్షణ ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. గతంలో సాయి ఎక్స్ లెంట్ స్కూల్ శిక్షణ ద్వారా గత విద్యా సంవత్సరంలో నలుగురు విద్యార్థులు నవోదయ సీటు సాధించడం జరిగిందని, ఇంకా సీట్లు సాధించేందుకు అదే స్ఫూర్తితో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను నవోదయ పాఠశాలలకు పంపి ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. నవోదయలో ఆరవ తరగతి పరీక్షల ప్రవేశానికై పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి



ఉంటుందని చెప్పారు. ఆన్లైన్ దరఖాస్తు ఆఖరి తేదీ 31-07-2026 అని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్ష తేదీ :28-11-2026 న ఉంటుందని తెలిపారు. ది:15-07-2026వ తేదీ నుంచి విద్యార్థులకు సాయి ఎక్స్ లెంట్ స్కూల్లో నవోదయ శిక్షణ క్లాసులు ప్రారంభమవుతున్నట్లు తెలియజేశారు. నవోదయ ఎంట్రెన్స్ పరీక్ష నందు మ్యాథ్స్, మెంటల్ ఎబిలిటీ, తెలుగు ఇంగ్లీష్ సబ్జెక్ట్ లపై పరీక్ష ఉంటుందని, ఈ సబ్జెక్ట్ లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్య ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం సాయి ఎక్సలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ 9 4 4 1 7 0 0 0 9 4 , 9440296832 కు కాల్ చేసి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెరపాల్వంచ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

## 37వ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

పాల్వంచ, జూలై 13, (నలుదిక్కులు) లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెరపాల్వంచ 2026--27 లయనిస్టిక్ ఇయర్‌కు నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ 37వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం పాల్వంచ బొల్లేరుగూడెంలోని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్‌పర్సన్ లయన్ కేదారేశ్వరరావు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా లయన్ చేపూరి బ్రహ్మాచారి, కార్యదర్శిగా లయన్ రంగనాథాచార్యులు, కోశాధికారిగా




(ట్రెజరర్) లయన్ మాడిశెట్టి రాజమనోహర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ ఎం.డి. రంజాన్, లయన్ దస్తగిరి, ఇతర క్లబ్ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నారు

# జిల్లాలో 3.36 లక్షల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు

**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రారంభించిన కలెక్టర్ అంకిత్**

**విద్యార్థుల ఆరోగ్యం--విద్యకు నులిపురుగుల నివారణే భరోసా**

పాల్వంచ, జూలై 13,(నలు దిక్కులు) విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడితేనే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) 16వ విడత కార్యక్రమాన్ని సోమవారం పాల్వంచ మండలం ఉలవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొల్లొరిగూడెం మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ప్రారంభించి విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్




ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల 3,36,136 మంది పిల్లలు, యువతకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు



మాట్లాడుతూ, నులిపురుగుల కారణంగా పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం, అలసట, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తడంతో పాటు శారీరక ఎదుగుదల, మానసిక వికాసం, చదువుపై ఏకాగ్రత కూడా దెబ్బతింటాయని తెలిపారు. ఆల్బెండాజోల్ మాత్రలు నులిపురుగుల నివారణకు సురక్షితమైనవి, ప్రభావవంత మైనవని పేర్కొన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రతి అర్హత కలిగిన చిన్నారికి మాత్రలు అందేలా తల్లిదండ్రులు, కలెక్టర్ వెల్లడించారు. వీరిలో 93,752 మంది అంగన్‌వాడీ చిన్నారులు, 1,06,310 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 28,273 మంది ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, 85,653 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, 15,872 మంది ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు, 6,276 మంది పాఠశాలకు వెళ్లని పిల్లలు ఉన్నట్లు వివరించారు. మొత్తం లబ్ధిదారుల్లో 1,76,029 మంది బాలురు, 1,60,107 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా--శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వసతి గృహం, కళాశాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు పంపిణీ చేయాలని, 1--2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్రను పొడి చేసి, 2--19 సంవత్సరాల వారికి పూర్తి మాత్రను నమిలి మింగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ రోజు మాత్రలు తీసుకోలేని అర్హులైన పిల్లలకు జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా ఆల్బెండాజోల్ మాత్రలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి అర్హత గల చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించి 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా బాలల ఆరోగ్యం ం రోగనిరోధక టీకాల అధికారి (డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ) డా. ప్రతాప్, వైద్యాధికారి డా. దేవేందర్, జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగభూషణం, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# షాబాద్ ఆరుగురు హత్యల కేసుకు ముగింపు..

ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ముమ్మరంగా గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలోనే పెంజర్ల గ్రామ శివారులో అతని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ పరీక్షల అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది

# సుడిగాలి పర్యటన చేసిన

## మండల బి ఎల్ ఓ కోఆర్డినేటర్ మేడరాజుల దిలీప్

**చంద్రుగొండ జులై 13 (నలుదిక్కులు)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలంలో సోమవారం అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ అదేనుసారం ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం లో భాగంగా సుడిగాలి పర్యటన చేసిన మండల బి ఎల్ ఏ కోఆర్డినేటర్ మేడరాజుల దిలీప్ఈ సందర్భంగా దిలీప్ మండలంలోని చంద్రుగొండ, దామరచర్ల, అయ్యన్న పాలెం, తదితర గ్రామాల్లో పర్యటించి బి ఎల్ ఓ లను, కలుసుకొని అలాగే బి ఎల్ ఏ ల దగ్గరకు వెళ్లి ఎస్ ఐ ఆర్ ఎన్యు రేషన్ ఫామ్ లలో ఓటర్ సమాచారం నమోదు ఎంతవరకు పూర్తికావచ్చింది, ఇంకెంత మిగులు ఉన్నవి అని ఆరా తీసి తెలుసుకోవడం జరిగింది ..అలాగే బి ఎల్ ఓ లకు,బి ఎల్ ఏ లకు సమయం దగ్గర పడుతున్న కారణంగా ఎన్యూ రేషన్ ఫారం లను మరల ఒకసారి ఇంటింటికి తిరిగి సరిచూసి మిగతా వారి దగ్గర నుంచి కూడా




కలెక్ట్ చేసుకోవాలని వారికి ఈ సందర్భంగా చెప్పడం జరిగింది

# రావికంపాడు గ్రామ కోదండ రామాలయానికి

## నిధులు విడుదల

**చంద్రుగొండ జులై 13 (నలుదిక్కులు)** చంద్రుగొండ మండలం, రావికంపాడు గ్రామంలో శ్రీ కోదండ రామాలయం శిథిలావస్థలో ఉండిపోగా గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామస్తులు గుడి నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో అని దిగులుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోగిన బోయిన కోటేశ్వరరావు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు గుడి గురించి, నిధుల గురించి చెప్పగా ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గత ఆరు నెలల నుంచి ఇదే విషయంపై హైదరాబాద్




కార్యాలయం కి తిరుగుతూ సోమవారం నిధులను విడుదల చేయించడం జరిగింది. ఈ నిధుల విడుదలలో జారే ఆదినారాయణ కృషి ఎంతగానో ఉంది నిధులన్నీ పుష్కర కార్యక్రమాలకు తరలించు తుండగా మా రావికంపాడు గ్రామానికి నిధులను వెంటనే సమకూ ర్చాలని అధికారులతో మాట్లాడి ఈ రోజున నిధులను విడుదల చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఫజల్ బక్షి, ఆలయ చైర్మన్ ఇనుముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# రేగా కాంతారావు అక్రమ నిర్బంధం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

## భూపతి శ్రీనివాసరావు

**మణుగూరు, జూలై 13 (నలుదిక్కులు)** సోమవారం సీతారామ ప్రాజెక్టు సాగునీటి సమస్యలపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేయాలని పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మణుగూరులోని ఆయన నివాసం వద్ద పోలీసులు ముందస్తుగా నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు.ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం సమర్పించడం ప్రతి రాజకీయ పార్టీకి, ప్రజాప్రతినిధికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన పేర్కొన్నారు.




శాంతియుతంగా చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోవడం, నాయకులను ముందస్తుగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు.ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచిందని భూపతి ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించే గొంతులను అణిచివేసే ప్రయ త్నాలు మానుకోవాలని, అక్రమ నిర్బంధాలను వెంటనే నిలిపివేసి ప్రజాస్వామ్య పద్ధతులను గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున మరింత బలంగా పోరాటం చేస్తుందని భూపతి శ్రీనివాసరావు హెచ్చరించారు


# ఆసియా వేదికపై తెలంగాణ అమ్మాయి సత్తా.. ప్రవల్లికకు స్వర్ణం

క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.మహిళల 4ఇ400 మీటర్ల రిలేలో ప్రవల్లికతో పాటు శ్రావణి సచిన్ సాంగ్లే, సాంద్రమోల్ సాబు, నోఫిసా ఖతూన్ సభ్యులుగా ఉన్న భారత జట్టు 3 నిమిషాల 33.62 సెకన్లలో రేసును పూర్తి చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ ప్రదర్శనతో ఆతిథ్య దేశం చైనాను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచింది.అంతర్జాతీయ స్థాయికి ముందే ప్రవల్లిక దేశీయ పోటీల్లో 23 స్వర్ణాలతో పాటు మొత్తం 35 రాష్ట్ర స్థాయి పతకాలు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఆమెను తీర్చిదిద్దిన కోచ్‌లను కూడా ముఖ్యమంత్రి అభి



.నందించారు .ఈ చాంపియన్‌షిప్‌లో భారత బృందం మొత్తం 3 స్వర్ణ, 4 రజత, 9 కాంస్య పతకాలతో కలిపి 16 పతకాలు సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేస్తూ, భారత అథ్లెట్లందరికీ శు భాకాంక్షలు తెలిపారు

# ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లు..




గేట్ల మరమ్మతులు చేపట్టిందని గుర్తుచేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బ్యారేజీ నిర్వహణను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర జీవనాడిగా భావించి తమ హయాంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించి రైతులకు మేలు చేశామని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని సీఎం తెలిపారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయనను ముంబైలో పరామర్శించినట్లు వెల్లడించారు. పూర్తిగా కోలుకున్న తర్వాతే

# కాళేశ్వరం చుట్టూ రాజకీయ వేడి..




కొనసాగుతున్నప్పటికీ రైతులు మాత్రం సాగునీటి భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితులు, జలవనరుల సమర్థ నిర్వహణ, రైతులకు సకాలంలో సాగునీటి అందుబాటు వంటి అంశాలే ప్రస్తుతం అత్యంత కీలకంగా మారాయి. రాజకీయాలకు అతీతంగా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలి..




ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.రైతులకు నీరు అందించేందుకు తమ ప్రభుత్వం నుంచి ఎలాంటి అడ్డంకులు లేవని, కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్లు, బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, కెనాల్స్, మోటార్లు, సబ్‌స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్య కేవలం ప్రభుత్వ నిర్ణయంతోనే పరిష్కారమవుతుందని అన్నారు.గోదావరి బేసిన్‌లోని పలు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, అప్పర్ మానేర్, మిడ్ మానేర్, అన్నపూర్ణ, అన్నారం వంటి జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. లోయర్ మానేర్ డ్యామ్‌లో నీటి కొరత కారణంగా కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాళేశ్వరం నుంచి నీటిని వినియోగించి రైతులకు సాగునీరు అందించాలని, రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు చెబితే కాళేశ్వరం అంశంపై ప్రజలకు స్పష్టత వస్తుందని అన్నారు.రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని, కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పాము కాటుకు ఇక

## 108లోనే ప్రాథమిక చికిత్స

**హైదరాబాద్, జులై 13 (నలుదిక్కులు ):** గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతులకు తరచూ ఎదురయ్యే పాము కాటు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం అందించేందుకు 108 సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించనున్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే గ్రామీణ ప్రాంతాలకు






కీలక చర్యలు చేపట్టింది. ఇకపై అత్యవసర సేవల వాహనం 108లోనే పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటోంది.పల్లెల్లో పాము కాటు ఘటనలు జరిగినప్పుడు సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేక ప్రాణనష్టం జరుగుతున్న సందర్భాలు ఉన్నాయి. పాము కాటు వేసిన తర్వాత వీలైనంత త్వరగా వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉండటంతో, అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.తాచుపాము, కట్లపాము, రక్తపింజరి వంటి విషసర్పాల కాట్లకు గురైన వారికి ప్రాథమిక చికిత్స చేరుకునే 108 వాహనాల్లో అత్యవసర మందులు, చికిత్సా పరికరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటివరకు 108 వాహనాల్లో ప్రధానంగా ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన వైద్య సదుపాయాలు ఉండేవి. తాజాగా పాము కాటు కేసులకు కూడా స్పందించే విధంగా సేవలను విస్తరించడం వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది.సకాలంలో చికిత్స అందించడం ద్వారా రైతులు, గ్రామీణ ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు

# ఇరాన్ 'హిట్‌లిస్ట్' కలకలం..

తీర్చుకుంటామంటూ చేసిన ప్రకటనల నేపథ్యంలో ఈ ప్రచురణ వెలువడింది.ఈ జాబితాలో అమెరికా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, ఇరాన్ నుంచి వచ్చే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధాన లక్ష్యంగా చూపించడంతో పాటు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరుల పేర్లు ఉన్నట్లు వెల్లడైంది. అమెరికా రక్షణ, విదేశాంగ శాఖలకు చెందిన ఉన్నతాధికారుల పేర్లు కూడా ఉన్నట్లు సమాచారం.ఈ సిద్ధంగా ఉన్నామని హెచ్చరించినట్లు సమాచారం. మరోవైపు హర్మూజ్ జలసంధి పరిసరాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి .అమెరికా--ఇరాన్ మధ్య కొనసాగుతున్న పరస్పర ఆరోపణలు, సైనిక కదలికల నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు మరింత ఉత్కంఠభరితంగా మారుతున్నాయి

# తిరుమలపై రాజకీయ వ్యాఖ్యలు వద్దు..

**తిరుమల,జులై 13 (నలుదిక్కులు ):** తిరుమల శ్రీవారి ఆలయంలో తొలి హారతి సంప్రదాయంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తిరుమలను రాజకీయాలకు వేదికగా మార్చే ప్రయత్నాలు చేయవద్దని ఆయన సూచించారు. శ్రీవారి ఆలయంలో తొలి హారతి సంప్రదాయం మైసూరు మహారాజుకు ఇచ్చిన ప్రత్యేక గౌరవమని, అది ఏ రాజకీయ నాయకుడికి సంబంధించిన అంశం కాదని స్పష్టం చేశారు.టీటీడీ పూర్తిగా ఆధ్యాత్మిక సంస్థ అని, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా ఉన్న తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని భానుప్రకాష్ పేర్కొన్నారు. ఆలయ సంప్రదాయాలను రాజకీయ కోణంలో చూడటం సరికాదని అన్నారు."టీటీడీ ఆధ్యాత్మిక క్షేత్రం.. రాజకీయ వేదిక కాదు" అని పేర్కొన్న ఆయన, డీకే శివకుమార్ తన వ్యాఖ్యలను





ఉపసంహరించుకుని భక్తుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు.తిరుమల శ్రీవారి ఆలయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని ఆయన కోరారు

# పెన్షన్ కోసం వెళ్లిన వృద్ధుడికి షాక్..

## ఖాతాలో రూ.759 కోట్లు!





**ముజఫర్‌పూర్,జులై 13 (నలుదిక్కులు ):** పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు వెళ్లిన ఓ వృద్ధుడికి బ్యాంక్ ఖాతా స్లిప్‌లో కనిపించిన భారీ మొత్తం క్షణాల్లో సంచలనంగా మారింది. బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటనలో ఓ వృద్ధుడి ఖాతాలో ఏకంగా రూ.759 కోట్లకు పైగా బ్యాలెన్స్ ఉన్నట్లు చూపించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు.తటియా సిహో గ్రామానికి చెందిన కామేశ్వర్ మిశ్రా (82) తన వృద్ధాప్య పెన్షన్ రూ.1,100 తీసుకునేందుకు స్థానిక కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లారు. డబ్బులు విత్‌డ్రా చేసిన అనంతరం తీసుకున్న స్లిప్‌లో ఖాతా బ్యాలెన్స్‌గా రూ.759.69 కోట్లు కనిపించింది. దీంతో వృద్ధుడితో పాటు సిబ్బంది కూడా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు.అదే సమయంలో దివ్యాంగ పెన్షన్ పొందుతున్న ఆయన కుమారుడి ఖాతాను కూడా పరిశీలించగా, అందులోనూ దాదాపు అదే స్థాయిలో రూ.759 కోట్లకు పైగా బ్యాలెన్స్ ఉన్నట్లు చూపించింది. దీంతో తండ్రీకొడుకుల ఖాతాల్లో కలిపి రూ.1500 కోట్లకు పైగా ఉన్నట్లు ప్రచారం జరిగింది.ఈ విషయం తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో వారి ఇంటికి చేరుకున్నారు. అయితే ఖాతాల్లో ఇంత భారీ మొత్తం ఎలా వచ్చిందో తెలియక వృద్ధుడు బ్యాంకు అధికారులకు సమాచారం అందించారు.విషయాన్ని పరిశీలించిన స్టేట్ బ్యాంక్ అధికారులు ఇది సాంకేతిక సమస్య కారణంగా ఏర్పడిన లోపమని స్పష్టం చేశారు. సర్వర్ సమస్య వల్లే స్క్రీన్‌పై, రశీదుపై తప్పుడు బ్యాలెన్స్ కనిపించిందని, ఖాతాల్లో వాస్తవంగా ఎలాంటి భారీ మొత్తం జమ కాలేదని తెలిపారు. అనంతరం బ్యాలెన్స్ వివరాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు దుర్మరణం

## ఎదురెదురుగా ఢీకొన్న ప్రైవేటు--ప్రభుత్వ బస్సులు.. 40 మందికి పైగా గాయాలు

**మదురై, జులై 13 (నలుదిక్కులు ):** తమిళనాడులో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు.



మదురై జిల్లా కొట్టంపట్టి సమీపంలో ప్రైవేటు బస్సు అదుపుతప్పి డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ప్రభుత్వ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, చెన్నై నుంచి మార్తాండం వెళు న్న ప్రైవేటు బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు డివైడర్ దాటి తిరుచిరాపల్లి వైపు వెళ్తున్న ప్రభుత్వ బస్సును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో ప్రభుత్వ బస్సు బోల్తా పడగా, ప్రైవేటు బస్సు రోడ్డుపక్కనున్న ప్రయాణికుల షెడ్డులోకి దూసుకెళ్లింది .శీఈ ప్రమాదంలో ప్రభుత్వ బస్సులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు



కోల్పోగా, బస్టాప్‌లో నిద్రిస్తున్న మరో వ్యక్తి కూడా మృతి చెందాడు. 40 మందికి పైగా గాయపడగా, వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. అతివేగం, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా ప్రాథమికంగా భావిస్తున్నారు